ఏనాటమీ థియేటర్లో

చందన్

బలవంతంగా వైరాగ్యం అలవర్చుకోవలిస్తే నాలుగు శవాల్ని ఒకేమారు చూడమన్నాడుం, వెనకటికి ఓ తత్వవేత్త నాలుగు కాదు, నాలుగుమీద పది శవాల మధ్య కూర్చున్న మాకు వైరాగ్యం సంగతేమిటో తెలియదు అంతే కాదు అవి శవాలని మాకు అసహ్యం వుండదు భయమూ వుండదు అయినా అదేమన్నమాట! వైరాగ్యతత్వం బుఱ్ఱలో ఎక్కి ఆలోచనల్లో పక్తే ప్రొఫెసర్ వూరుకుంటాడా?!

ఏనాటమీ థియేటర్‌లో స్టూల్ మీద కూచుని కత్తికఠారులు బల్లమీదికి విసరేయి 'ఈ వేళ నువ్వు చేయరా డిస్సెక్షన్' అన్నాడు నా పార్ట్‌నర్ విశ్వనాథం వాడికి ఒళ్లో బద్ధకంకూడా పెరిగిపోతున్నాయి

'ఈవేళ నీ టరన్ రా నేను చేయను' అన్నాను, లాంగదీర్ఘమనే ధీమాతో. తెలుపురుమాలుతో మొహం తుడుచుకుంటూ తలెగరేశాడు నిమిషంలో వాడి అభిప్రాయం? 'ఒంపుతున్నావురా మిస్టర్' అంటూ లేచి, స్కాల్‌పెల్, ఫోర్‌సెప్స్ తీసుకుని 'ఊఁ చదవరా' అన్నాడు పుస్తకం విప్పాను

థియేటర్ అంతా గోలగా వుంది ముఖ్యంగా పైకార్నర్‌లోంచి తీవ్రమైన సంచలనం వినవస్తోంది అక్కడంతా ఆడవాళ్ళు! అంతమందిలో సావిత్రి ఓమూల కూచుని పుస్తకం చదువుతోంది ఎదురుగుండా 'ట్రే'లో లివర్ వుంది

'బాడీకి ఆయిల్ రాసినట్లు లేదురా వాసన వేస్తోంది' అన్నాడు విశ్వనాథం 'బాడీ' అంటే మరేం కాదు శవానికి మరోపేరు. నిజమే! బాడీ ఎండిపోతోంది ఎండిపోయిన జీవితాలకి మల్లే ఎండిపోయిన శవాలంటే అందరికీ రోత!

'ఓరోయ్ యీవేళ రేపట్లో తాజా బాడీలు వస్తే మనం చెప్పి తీసుకుందాంరా' అన్నాడు. అశుభం శాంతించుగాక, అనుకున్నాను మనసులో ఏడి కోరిక ప్రకారం కింగ్ జార్జి హాస్పిటల్లో ఓ అభాగ్యుడు మాకోసం చావాలన్నమాట!

'అయినా కొత్తబాడీలు వస్తే మనదాకా వస్తాయేమిటి ఇప్పటికే చాలుంది తైలకొట్టివున్నారు' అన్నాడు అకార్నర్‌కేసి చూచి, స్కిన్ ఫ్లాప్ తీస్తూ ఏది తెలివి గాని, ఆమాత్రంఅభిమానం లేకుండా యీ ప్రపంచం ఎలాగ నడవగలుగుతుందంటావు!

'యీ ప్రపంచంలో కొన్ని విషయాలనుగూర్చి మనం అతిగా ఆలోచించకూడదురా మనకు పట్టనట్లు వదిలేయాలి' అన్నాను 'యస్ యస్ ,' అన్నాడు తలెగరేసి నవ్వుతూ

ఎప్పుడో మాటల సందర్భంలో పుస్తకం మూసుకుపోయింది విప్పి పది పంక్తులు చదివి వినిపించాను. విశ్వనాథం పొట్టలోకి చేయి పోనిచ్చి స్ప్లీన్ పట్టుకుని దాని ఆర్టిరియల్ సప్లై వెదికి కుదిపవచడంలో లీనమయ్యాడు రక్తనాళం ప్రక్కన యింకొక రక్తనాళం! అవి కూడ యీ జీవితపు సమస్యల్ని అర్థంచేసుకో ప్రయత్నిస్తున్న వేదాంతులకిమల్లే అవుపిస్తుంటాయి నాకు ఎక్కడి అరోర్టా! అక్కణ్ణించి బయలుదేరి దారిలో మజిలీలు చేసుకుని, మంచీ చెడ్డా చూసుకుంటూ ఎంతదూరం పోతాయని! వాటిలో అహం లేదు అంతా పరోపకారమే. పోయి అనేక భాగాలకు సప్లై చేసి, అప్పుడు తృప్తితో కాపిలరీస్ రూపంలో విస్తరించిపోతాయి అంతే దాని జీవితం వినా ఎంతో క్రమంతో కూడుకున్నది!!!

సన్నగా నవ్వు వినిపిస్తోంది దూరం నుంచి శవాలమీదుగా దూరాన్న రమాదేవి కనిపిస్తూంది ఎల్లప్పుడూ నవ్వు! అర్థంలేని అభిప్రాయాలతో జీవిస్తున్న మానవులంటే నాకెంత అభిమానమో, రమాదేవి అంటే కూడ అంతే అభిమానం

'డామిట్ తెగిందిరా' అని ఓ చిన్ని హాలికేక పెట్టి స్కాల్‌పెల్ బల్లమీద పడేశాడు విశ్వనాథం

'చేయి కోసుకున్నావా?' పురిక్కిపడి లేచి నుంచున్నాను అనుకున్నంత పనికాలేదు ఆర్టరీ ఒకటి తెగింది ఎర్రగా చిందుతుని వస్తోంది తెగిన రక్తనాళంలోంచి విశ్వనాథానిది పదునుచేయి ఎప్పుడూ యింతే వాడి చేయి పడిందంటే నరాలూ, రక్తనాళాలూ గోలపెడ్తాయి అన్నిటినీ కోసేస్తాడు

'ఒరేయ్ మిస్టర్ బాడీ ఎండిపోయిన మూలాన్న స్ట్రక్చర్ సరిగా రావడం లేదురా' అన్నాడు అఘోరించావులే, అనుకుని, 'పర్వాలేదులే ఎలాగా స్లీవ్ తియ్యాలిగా జాగ్రత్తగ తీయి' అని నచ్చచెప్పి చదివి వినిపించాను మళ్లా 'స్కాల్‌పెల్' పుచ్చుకుని 'కోతలోకి దిగాడు విశ్వనాథం నేను స్టూల్ మీద కూచుని గడియారం కొట్టే గంటల్ని లెక్కపెడ్తుంటే భుజంమీద భారంగా చేయిపడగా వెనక్కి తిరిగాను సదాశివం! సదాశివం నవ్వుతూ వచ్చి స్టూల్ మీద కూచుని - 'దొరికిపోయాడ్రా మాధవ్‌గాడు' అన్నాడు నాకు అర్థంకాలేదు విశ్వనాథం డిస్సెక్షన్ మానేసి సదాశివంకేసి చూస్తున్నాడు

'ఏం జరిగిందిరా' అని అడుగుదామనుకున్నాను కాని నేను సదాశివం అడగక్కర్లా తనే ప్రారంభించాడు 'విన్నావట్రా మాధవ్‌గాడు నిన్న పిక్చర్‌కి వచ్చాడు ఒక్కడూ కాదు శైలాతో సహా' నవ్వుతున్నాడు ఆ నవ్వులో బాధ అసహనం అనుమానం తెరంగాలమల్లే లేస్తున్నాయి తన హృదయంలోని బాధని బైటికి తెలియపరుస్తావుంటే గాని చాలమందికి మనశ్శాంతి వుండదు మాధవరావంటే మా సీనియరు అయితే శైలా యెవరు? వినా మన కెందుకని - 'వాడికి ధైర్యం వుందిరా' అన్నాను విశ్వనాథం బాడీ తొడమీద 'స్కాల్‌పెల్' గుచ్చుతూ 'ధైర్యంకాదురా మిస్టర్ వాడికి కారు వుంది' అన్నాడు 'అఁ - అదే అదే' అన్నాడు లేచి వెళ్ళిపోతూ సదాశివం. విశ్వనాథం వాడు వెళ్ళినవంకే చూస్తూ 'పాపం! యితకాలంలో వస్తాడా' అన్నాడు

'ఎవర్రా ఆ శైలా' అని అడిగాను,

ఆమాత్రం తెలీదా - అన్నట్లు నావైపు చూచి నవ్వాడు విశ్వనాథం.

థియేటర్ అంతా నిశ్శబ్దమయింది. విశ్వనాథం ఎబౌ మెన్ లోకి చెయిపోనిస్తూ 'ఊఁ-చదవరా మిష్టర్. ప్రొఫెసర్ వస్తున్నట్లున్నాడు' అన్నాడు. మూసినపుస్తకం విప్పి తీక్షణంగా చదువుతున్నట్లు నటిస్తూ ఆలోచిస్తున్నాను. మెడికల్ కాలేజీకి రావడమే ఎంతోమంది కొంగ్రొత్త అభిప్రాయాలతో వస్తుంటారు. ఎందుకో ఆ గ్లామర్! అదయినా ఎంతకాలమని! యితరుల సమస్యల్ని మనవిగా అర్థం చేసుకోవడంలో తృప్తివుండొచ్చుగాని, మనశ్శాంతి వుండదుగదా - మాధవరావు తన లైలాతో పిక్చరుకు పోతే మధ్య వీడికెందుకో ఆబాధ. జీవితపు విలువలు తెలుసుకోలేని మానవుడు!

కళ్ళద్దాలు సర్దుకుంటూ ప్రొఫెసర్ అడుగులో అడుగు వేసుకుంటూ వస్తున్నాడు. అంతా గప్ చిప్. కార్నర్ వాళ్లంతా మహాబుద్ధిమంతులై పోయారు. గుసగుసలు... వికిలినవ్వులు దాచుకున్నారు. విశ్వనాథం కంగారు చూడాలి. చెమట కారుతున్న మొహంతో, పేగులు అటూయిటూ కలగాపులగం చేస్తున్నాడు. ఏమిటో వాడి అభిప్రాయం! మనం చేస్తున్నది స్ప్లీన్‌రా' అన్నాను.

'నా మొహం...ఏదిరా అవుపించడం లేదు' అన్నాడు కంగారుగా. నాకు నవ్వు వచ్చింది. అణుచుకుని లేచి నిలబడి చూశాను. నిజమే! వుండాల్సినచోట లేదు అది. ఏమయిందా అని - ఆశ్చర్యపోతూ ప్రక్కకి తిరిగేటప్పటికి నాకు నవ్వాగిందికాదు. హారి! విశ్వనాథం దాన్నెప్పుడో డిటాచ్ చేసి మాటల సందర్భంలో బల్లమీద పెట్టేశాడు. 'అదిగోరా.' అని చూపించాను.

'ఓ...సారీ! అంటూ తీసి దాన్ని మళ్లా యథాస్థానంలో పెట్టేసి తాపీగా నిట్టూర్చాడు. యీలోగా మామూలు సద్దు ప్రారంభమయింది; ప్రొఫెసర్ వెళ్లిపోవడంతోనే-

అమ్మయ్య - అంటూ స్టూల్ మీద కూచుని 'ఎవర్రా...ఆలైలా' అని అడిగాను. విశ్వనాథం తలెగరేసి నవ్వుతూ 'అదేరా...సదాశివం వూరమ్మాయి. మన క్లాసుమేటు' అన్నాడు. ఓ! యిందుకా సదాశివంగాడికీ అసహనం.

'నిజంగా వాసంతి మాధవరావుతో పిక్చరుకు వెళ్ళిందా' అని అడిగాను.

'అదంతా ఓ నాటకం లేరా. సదాశివాన్ని ఏడ్పించడానికి ఎవరో చెప్పివుంటారు. వాడు పడేబాధ చూశావుగా. వాణ్ణి ఏడ్పించాలంటే అందరికీ సరదా' అన్నాడు విశ్వనాథం.

'అయినా...వాడందరికీ చనువు యిస్తాడా' అన్నాను.

'చనువు ఏమిట్రా - నీబొంద' అని విశ్వనాథం స్టూల్ మీద కూచుంటూ 'వేషవేషాలు వేస్తుంటే ఎవళ్ళకి కోపంరాదురా. లేడీస్ లోకూడా వాడికి చెత్త పేరు వుంది తెల్సా' అన్నాడు. నాకు ఎలాగో అనిపించింది. 'ఏం-' అన్నాను.

విశ్వనాథం యివ్వాల్టికి చాల్లే-అన్నట్లు కత్తికటారులు బల్లమీదపడేసి 'అది కాదురా మిష్టర్. సదాశివంసంగతి నీకు తెలీదుగామోసు. ఆ వాసంతివుందా, యిద్దరిదీ ఒకేవూరు. వాసంతికి తను లోకల్ గార్డియన్ అయినట్లు వ్యవహరిస్తుంటాడు వీడు. ఆవిడతో మన మెవరం మాట్లాడకూడదట. మాట్లాడితే వీడికి మంట. అర్థమయిందా?

చూడు, యింతాచేసి వాసంతి వీణ్ణి లెక్క చేయదు. పాపం. వీడిది అదోరకం మనస్తత్వంలే-' అంటూ గేటువైపు చూసి ఆగాడు. తోటేలు బాడీని మోసుకువస్తున్నారు. ఎవడీ అభాగ్యుడు! తెచ్చి మా ఎదురు వరుసలో మూడో టేబిల్ మీద పెద్దశబ్దంతో పడేశారు. విశ్వనాథం ముందుకు వంగుతూ - 'మనకీ బాడీ' 'ఎలాట్' చేస్తే బావుండునురా - స్ట్రిక్చర్స్ బాగా వచ్చేవి' అన్నాడు. యిక బాడీకోసం వేట ప్రారంభం. నాకు తెల్సినంతమట్టుకు ఆ అభాగ్యుడి ఆత్మ యింకా పరలోకానికి పోయేత్రోవలోనే వుండివుంటుంది. అప్పుడే యిక్కడ వాణ్ణిపంచుకుని కోద్దామనుకుంటున్నారు. పైకార్నర్ లో సంచలనం తగ్గి, కొంతమందివచ్చి నించుని ఏ పోర్షన్ చేయడమాయని తర్జన భర్జన చేసుకుంటున్నారు. సావిత్రి కళ్ళల్లో బాడీ మీద సానుభూతి అవుపిస్తోంది. ఏమిటో! ఆవిడ కళ్లు చూస్తుంటే నాకు ఏమిటేమిటో జ్ఞాపకం వస్తుంటాయి. 'తుపానులో తడిసిన, జడిసిన గోమాతల తమ్ములు' అని శ్రీశ్రీ యీవిడ్ని చూసిం తరువాత రాసాడా - అనిపిస్తుంటుంది నాకు... కాని నా అభిప్రాయం నిజంకాకపోవచ్చు.

విశ్వనాథం కళ్ళు బాడీమీదలేవు. విచ్చలవిడిగా విహరిస్తున్నాయి. వాసంతీ... లావణ్యా అప్పుడే అసిస్టెంటు ప్రొఫెసర్ రూంలోకి వెళ్తున్నారు, బాడీ ఎలాట్‌మెంటుకోసం, ఉద్దండులు! 'ఒరేయ్ మిష్టర్. మనం పైభాగం చేద్దామా' అన్నాడు విశ్వనాథం - సావిత్రి తన జాగాకి వెళ్లి స్టూల్ మీద కూచుని పుస్తకం విప్పి చదువులో నిమగ్నమయింది. విశ్వనాథం నాకళ్ళల్లోకి చూస్తూ 'ఏమిట్రోయ్. ఆకార్నర్ తడిపేస్తున్నావు' అన్నాడు. వాడివైపుకు తిరిగి 'సావిత్రిగురించి నీ అభిప్రాయం ఏమిట్రా' అని అడిగాను. అనేసి నాలుక కరచుకుని ఏంలాభం! వాడు నవ్వుతూ లేచాడు. నేను వారించకపోతే ఆచేతులో నాభుజం తట్టేవాడే. 'కొంతమంది యీ ప్రపంచంలో తమకు తెలీకుండానే కొన్ని ప్రాంగణాల్లో ప్రవేశిస్తుంటార్రా, అలాంటివర్గానికి చెందినదే సావిత్రికూడాను. పాపం, చదువుకు స్వస్తిచెప్పి హాయిగా పెళ్ళిచేసుకుంటే సుఖపడేది...' అన్నాడు విశ్వనాథం నవ్వుతూ వుపన్యాస ధోరణిలో. నాకు

(42-వ పేజీ చూడండి)

ఒక గంటలో యౌవ్వనము
కామస్తంభన
ధాతుపుష్టి, సంసారసుఖము విచ్చుటలో సాటిలేనిది నిరాశచెందిన వృద్ధులయందు శక్తి. ఉత్సాహము నిచ్చును రు 2-8-0.
మదన మంజరి ఫార్మసీ
184, వైనాబజారు రోడ్డు, మద్రాసు.
బెజవాడ-శ్రీనివాస మెడికల్ స్టోర్సు-పొద్దురోడ్డు
రాజమండ్రి-ఈశ్వరదాస్ & కో. మెయిన్ రోడ్డు
నెల్లూరు: ఆర్యన్ ఫార్మసీ-ట్రంకురోడ్డు
ఇతర కేంద్రాల్లో ఏజెంట్లు కావాలి

కుష్టు ★ బొల్లి
వగైరా మేహముచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు, గ్యారంటీ చికిత్స, కేటలాగు ఉచితం. జి. వి. రెడ్డి అండ్ కో., (రిజిష్టర్డు) "భాస్కరాశ్రమము" గోపాలపురం, తూ. గోదావరి.

★ దీర్ఘాయువు ★

అయినతర్వాత దక్షిణ ద్వారం దగ్గరకు తీసుకువెళ్లి, నగరం దక్షిణ దిశలో నిలిపి, నాలుగుముక్కలు క్రింద నరకండి. నరికి ఆముక్కలను నాలుగు దిశల్లోను బలిఇవ్వండి" భటులు "చిత్తం అంటే చిత్తం" అన్నారు. రాజు ఆజ్ఞాపించినట్లు కోసలరాజు దిఘితిని, ఆయన భార్యను, పెద్ద తాడును, పొడుగైన దాన్ని గట్టిదైన దాన్ని తెచ్చి, రెక్కలు వెనక్కి విరిచికట్టి పదునైనకత్తి తెచ్చి, తలలు గొరిగి, ఇంటి ఇంటిముందు నిలుపుతూ, వీధి వీధిని ఊరేగిస్తున్నారు. ఇంకా దక్షిణద్వారం రాలేదు. జనం మూగి చూచే వారు ముగిచూచే వారు గాను, అయ్యో! పాపం! అనేవారుగాను, ఎంతవానికి ఎంత అవస్థ వచ్చింది అనేవారు, ఎంత వానికి ఎంత అవస్థ వచ్చింది అనే వారుగాను, వున్నారు. ఊరేగింపు దారిని ఊరేగింపు జరుగుతున్నది. ఇంతలో కుమార దీర్ఘాయువు అక్కడికి వచ్చాడు. (ఇంకా వుంది)

★ ఎనాటి విూ థియేటర్లో ★

(23 వ పేజీ తరువాయి)

కోపం వచ్చింది. ఏమిటో వాడి అభిప్రాయం. 'నోరు మూయరా, చులాగ్గా మాట్లాడ్డం చాల తేలికయిన విషయం కానీ - అంతకంటె హైన్యం మరొకటి వుండబోదు' అన్నాను.

'నా అభిప్రాయం అడిగావు కనుక చెప్పాను, నీకు కోపంవస్తే నేనేంచేయను.' అన్నాడు విశ్వనాథం మొహంమాడ్చుకుని. 'సరేలే...పోయి చేతులు కడుక్కురా' అన్నాను యిక ఆప్రస్తావన మారుద్దామని. 'టైం ఎంతయిందిరా' అని వెనక్కి తిరిగి ఓ మారుగడియారంకేసి చూచివెళ్లాడు. యింకా పదినిమిషాలుంది. థియేటర్ అంతా గజిబిజిగావుంది. డిస్సెక్షన్ పూర్తి చేసి స్కిన్‌ఫ్లాప్స్ వేస్తున్న వాళ్లూ, తాము ఎక్స్‌పోజ్ చేసిన స్ట్రక్చర్స్‌ని యితరులకు చూపిస్తున్న వాళ్లూ...సర్వం పూర్తిచేసుకుని వాష్‌బేసిన్ దగ్గిరికి వెళ్తున్న వాళ్లూ - అంతా హడావిడిగా వుంది. ఎక్కణ్ణించో కొట్టుకొచ్చాడు సదాశివం. వాడి మొహంలో సంతోషం నాట్యమాడ్తూంది.

'ఒరేయ్...విన్నావా' అన్నాడు. వాడిమొహం కేసి చూశాను.

'కొత్తబాడీ వచ్చింది చూశావా... దాంట్లో మాకు ఎబ్డోమెన్ యిచ్చాడు' అన్నాడు. విశ్వనాథం చేతులు కడుక్కునివచ్చి పుస్తకాలు పట్టుకుంటూ 'అయితే నువ్వు చేసేది' అన్నాడు. సదాశివానికి వ్యంగ్యం అర్థమయినట్లు లేదు: విశ్వనాథంకేసి చురచుర చూచి నావైపు తిరిగి, మెల్లిగా 'అదికాదురా బ్రదర్. థొరాక్స్ ఎవళ్లకి ఎలాట్ చేశాడో తెలుసా: వాసంతీ అండ్ హెర్ పార్ట్‌నర్ గాట్ ది థొరాక్స్—' అని ఓ చిలిపినవ్వు విసరి పెద్ద అంగలు వేసుకుంటూ వెళ్ళిపోయాడు.

విశ్వనాథం నావైపు చూచి 'చూశా - వీడి సరదా మండా' అన్నట్లు పెదవి విరచి 'యీ వేళ సదాశివానికి పండగే' అన్నాడు.

బెల్ బెల్ మ్రోగింది. అంతా లేచి వాష్‌బేసిన్ కేసి పోతున్నారు. అందరి మొహాల్లోనూ పడినకష్టాల అట్టడుగునుంచి వచ్చిన తృప్తికి ఏదో అవుపిస్తోంది. సావిత్రి మొహంలోని భావాలు కళ్లల్లో కేంద్రీకరింపబడి వుంటాయి. సావిత్రి ఎప్పుడో వెళ్ళిపోయింది, నిశ్చలంగా, నిశ్శబ్దంగా పడుకున్న శవాల మధ్యనించి. బైట బస్సు ఆగిన శబ్దాన్ని నెమరు వేసుకుంటూ విశ్వనాథం వెనకాతల నడిచాను... ★

★ ముచ్చటగా ముగ్గురు ★

(31 వ పేజీ తరువాయి)

వాళ్లు అతి ఆశ్చర్యంగా అడిగారు 'అవునన్నాను "

"చంపేశారు. ఆలాగుని ఏడాదిక్రితమే ఎత్తేశారండీ. ఇప్పుడా పేరుతో లాజు ఎక్కడా లేదు. దాని కోసం వెతకటం మానేసి యింకొంచెం ముందుకి ప్రయాణం సాగించారంటే 'క్లీవ్' రేవు వస్తుంది. అక్కడి కెళ్లండి!" అని నన్ను హెచ్చరించి "వెల్లింగ్ ఫర్డ్ లాజు కోసం వెదుకుతున్నాడురా యీయన ఎవడో కాని!" అని వాళ్లల్లో వాళ్లు నవ్వుకోవటం మొదలుపెట్టారు.

వెధవది — వెల్లింగ్‌ఫర్డ్ లాజు ఎత్తేశారని నాకు తెలియనే తెలియదు. తెలిస్తే దానికోసం యింత సేపు వెతికేవాడినే కాదు. ఇంతమంచి వార్త చెప్పినందుకు వెంటనే వెళ్లి వాళ్లందరినీ గట్టిగా కౌగలించుకొందామని పించింది. కాని అందుకు వీల్లేకుండా అక్కడ నది అతివేగంగా ప్రవహిస్తోంది. వారిపట్ల నాకు కలిగిన కృతజ్ఞత నంతటినీ మాటల్లో మాత్రమే వెల్లడించి వూరుకోవలసి వచ్చింది.

నేనూ, నాతోపాటు ప్రయాణం చేస్తున్న ఆ అమ్మాయి కూడా, వాళ్లు కనుచూపు మేరదాటి పోయేదాకా చేతిరుమాళ్లు వూపుతునే వున్నాం. వాళ్లందరినీ ఒక్క వారంరోజులపాటు మాయింటికి వచ్చివుండి మా ఆతిథ్యం స్వీకరించమని కూడా ఆహ్వానించినట్లు నాకు లీలగా జ్ఞాపకం.

ఇక అక్కడనుంచీ ఆ అమ్మాయీ నేనూ ధైర్యంగా పాటలు పాడుకొంటూ భోజనాలవేళకి కొంపకి చేరిపోయాం.

(ఇంకావుంది)